7న ఆంధ్రజ్యోతి-ఏబీఎన్

ముత్యాల ముగ్గుల పోటీలు

● మహిళలందరికీ ఆహ్వానం

సనత్‌నగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ప్రతి యేటా సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గులు.. పవర్డ్ బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు.. రియల్ పార్టనర్ స్వర్ణసీమ సుకేతన' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీలు ఈ నెల 7న సనత్‌నగర్ జీహెచ్‌ఎంసీ వెల్ఫేర్ సెంటర్ గ్రౌండ్‌లో జరగనున్నాయి. ఆసక్తి గల మహిళలు ఈ పోటీలో పాల్గొనవచ్చు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.6 వేలు, ద్వితీయ బహుమతి రూ.4 వేలు, తృతీయ బహుమతికి రూ.3 వేలు ప్రదానం చేయనున్నారు. ఈ పోటీలో చుక్కల ముగ్గులు మాత్రమే వేయాల్సి ఉంటుంది. ముగ్గుల రంగులు మహిళలు వెంట తెచ్చుకోవాలి. ఈ పోటీలకు ఆసక్తి గల వారు 9848320091, 9866305718లో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా నిర్వాహకులు తెలిపారు.



విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అంజయ్య ఆధ్వర్యంలో సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను అకౌంట్స్ అధికారులు, అసోసియేషన్ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాసర్ షరీఫ్, వి.పరమేష్, జె.స్వామి, టీఎస్ఎస్పీడీసీఎల్ కంపెనీ సెక్రటరీ కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి



కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

సనత్‌నగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ డివిజన్ అశోక్‌కాలనీ ప్రాంగణంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చొరవతో పెండింగ్‌లో ఉన్న పనులన్నీ పూర్తి కావస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈ యతేంద్రమోహన్, వంశీ, రెవెన్యూ అధికారి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు బాల్‌రెడ్డి, సురేష్‌గౌడ్, సరాఫ్ సంతోష్, ఖలీల్ బేగ్, రాజు, పుష్పలత, పద్మ, సరితగౌడ్, రాజేష్ ముదిరాజ్, జమీర్ బేగ్ పురుషోత్తం, అశోక్ పాల్గొన్నారు.



సనత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ స్థానిక బాలికల హాస్టల్‌లో ఉండే విద్యార్థినులకు పాఠశాల సాంఘికశాస్త్రం ఉపాధ్యాయులు విద్యాసాగర్ దుప్పట్లు పంపిణీ చేశారు

● సనత్‌నగర్, ఆంధ్రజ్యోతి

తెలంగాణ విద్యారంగంలో మార్పులు రావాలి

కవాడిగూడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యారంగంలో మార్పులు రావాలని మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ విశ్లేషకులు విద్యావేత్త కె.నాగేశ్వర్ అన్నారు. దోమలగూడలోని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ప్రొఫెసర్ నాగేశ్వర్, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం కేజీ టు పీజీ విద్యపై హామీ ఇచ్చి విద్యారంగానికి కేటాయింపులు పెంచకుండా ప్రభుత్వ విద్యను అస్తవ్యస్తం చేసిందని ఆరోపించారు. అందరికీ నాణ్యమైన, గుణాత్మక విద్యనందించే వైపు నూతన ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. అందుకోసం నూతన ప్రభుత్వం తన మెనిఫెస్టోలో చెప్పిన విధంగా విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జంగయ్య, చావ రవి, కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, ప్రధాన సంపాదకులు పి.మాణిక్‌రెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ ఎల్.అరుణ, కమలకుమారి, రాష్ట్ర కార్యదర్శులు ఎ.సింహాచలం, గాలయ్య, కొండల్‌రావు, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నాయకులు రాజారావు, శ్యామ్, జగన్నాథ్ తదితరులతో పాటు ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌గా పురేందర్‌రెడ్డి



పురేందర్‌రెడ్డి

సనత్‌నగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌గా పురేందర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన బాలరాజు సీటీఎస్ మాదాపూర్‌కు బదిలీ అయ్యారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తానని పురేందర్‌రెడ్డి పేర్కొన్నారు.

జేఎన్‌టీయూ పీజీ హాస్టళ్లకు ముగ్గురు వార్డెన్లు

హైదరాబాద్ సిటీ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలోని లేడీస్ పీజీ హాస్టళ్లకు ముగ్గురు వార్డెన్లను నియమిస్తూ ప్రిన్సిపాల్ విజయకుమార్‌రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. పీజీ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పలువురు విద్యార్థినులు గురువారం జేఎన్‌టీయూ ప్రధాన గేటు వద్ద బైఠాయించి ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒకరిని రెగ్యులర్ వార్డెన్‌గా, ఇద్దరిని అసోసియేట్ వార్డెన్లుగా నియమించారు. వీరితో పాటు డిసిప్లిన్ అండ్ మెయిటెనెన్స్ కోఆర్డినేటర్లుగా ఐదుగురు కాంట్రాక్టు అధ్యాపకులను నియమించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

'గుంటూరు కారం' ప్రీ రిలీజ్

ఈవెంట్‌కు అనుమతి నిరాకరణ

బంజారాహిల్స్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): మహేష్‌బాబు నటించిన 'గుంటూరు కారం' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఈ నెల 6న యూసుఫ్‌గూడ ప్రథమ బెటాలియన్‌లో ఈవెంట్ నిర్వహించేందుకు అనుమతించాలని నిర్వాహకులు పోలీసులకు దరఖాస్తు చేసుకున్నారు. ఇటీవలే బిగ్‌బాస్ ఫైనల్స్ సందర్భంగా అన్నపూర్ణ స్టూడియో వద్ద జరిగిన అలజడి, గతంలో తలెత్తిన ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకొని జూబ్లీహిల్స్ పోలీసులు అనుమతి నిరాకరించారు.

ఆన్‌లైన్‌లో ఉచితంగా యోగా తరగతులు

హైదరాబాద్ సిటీ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్‌లో యోగా తరగతులను వసంత యోగా అకాడమీ నిర్వహిస్తోంది. 18 ఏళ్లు దాటిన వారికి తరగతులను ఉచితంగా అందించనున్నట్లు వసంత యోగా ట్రస్ట్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈనెల 7 నుంచి ప్రతి ఆదివారం ఉదయం 6.30 గంటలకు క్లాసులు జరుగుతాయని, వివరాలకు 9989703034 నెంబర్‌కు ఫోన్ చేయవచ్చని నిర్వాహకులు తెలిపారు.

రోడ్ల పనులను పూర్తి చేయండి



ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో గాయత్రిహిల్స్‌వాసులు

బంజారాహిల్స్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రోడ్ల పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జూబ్లీహిల్స్ డివిజన్ గాయత్రిహిల్స్ కాలనీవాసులు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను కోరారు. బంజారాహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వారు ఎమ్మెల్యేను కలిశారు. పలు సమస్యలపై చర్చించారు. అనంతరం దానం మాట్లాడుతూ గాయత్రిహిల్స్‌లో నెలకొన్న ప్రతీ సమస్యను పరిష్కరించే దిశగా పనిచేసినట్టు చెప్పారు. కాలనీలో ఇంకా రెండుచోట్ల రోడ్లు వేయాల్సి ఉందని తెలిపారు. నిధులు కేటాయించినట్టు చెప్పారు. అయితే, టెండర్ పని ఇంకా పెండింగ్‌లో ఉందని, ప్రజాపాలన పూర్తి కాగానే అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఎన్నికల ముందు నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు మొదలయ్యాయని, మరికొన్ని పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు.

ప్రైవేట్ పాఠశాలల క్యాలెండర్ ఆవిష్కరణ

బంజారాహిల్స్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. రికగ్నైజ్‌డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ రూపొందించిన క్యాలెండర్‌ను శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పేద విద్యార్థులకు చేయూతనందించాలని సూచించారు. కార్యక్రమంలో అగస్టిన్, ఉమామహేశ్వరరావు, కుత్బుద్దీన్, విజయ్‌కుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాగంటి

ఫెయిల్ అయితే మరోసారి ప్రయత్నించాలి

● కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, విజ్ఞానయాత్రకు వెళ్లి వచ్చిన విద్యార్థినులు

పంజాగుట్ట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఏ విషయంలోనైనా ఫెయిల్ అయితే కృంగిపోకుండా, మరలా ప్రయత్నిస్తే తప్పక విజయం వరిస్తుందని హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం యూసుఫ్‌గూడ ప్రధాన రహదారిలోని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వరరావు, సిబ్బంది స్టేట్ హోమ్‌లో ఆశ్రయం పొందుతున్న అనాథ పిల్లలను ఇస్రో, చెన్నై, ఇతర ప్రాంతాలకు ఇటీవల విజ్ఞానయాత్రకు తీసుకెళ్లారు. వీరితో కలెక్టర్ మాట్లాడారు. పుస్తకాలు ఒకవైపు విజ్ఞానాన్ని అందిస్తే పరిసరాలు, తోటి విద్యార్థులతో చర్చించడం, విజ్ఞాన యాత్రల వల్ల విజ్ఞానం వస్తుందన్నారు. ఇష్టంతో చదివితే ఉన్నతస్థాయికి వెళ్తారని విద్యార్థులకు సూచించారు.

పర్సనలైజ్డ్ ఔషధాలను అందించడం కీలకం

ఏఐజీ ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి



డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డితో వైద్యులు

హైదరాబాద్ సిటీ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఆస్పత్రి పర్సనలైజ్ మెడిసిన్ ప్రామాణిక అభ్యాసంగా మారాలని, అందరికీ కచ్చితమైన, సమర్థవంతమైన, సరసమైన పర్సనలైజ్ ఔషధాలను అందించడం అనేది కీలకమని ఏఐజీ ఆస్పత్రి చైర్మన్, గ్యాస్ట్రోఎంటరాలజీ చీఫ్ డాక్టర్ డి.నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లో ఉప్పలూరి-హెచ్ పర్సనలైజ్డ్ మెడిసిన్ క్లినిక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన 'జెనీకనెక్ట్ ఆర్ఎక్స్'ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్సనలైజ్డ్ మెడిసిన్‌పై పరిశోధనలు జరగాలన్నారు. డాక్టర్ వినయేందర్ తుల్లా మాట్లాడుతూ జెనీకనెక్ట్ ఆర్ఎ 'జెనీకనెక్ట్ ఆర్ఎక్స్' జన్యు సమాచారాన్ని డీకోడ్ చేయడం ద్వారా డ్రగ్ డిస్కవరీలో విప్లవాత్మక మార్పులు చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైద్యులు కళ్యాణ్ ఉప్పలూరి, హిమ చల్లా, ఏఐజీ ఆస్పత్రుల వైస్ చైర్మన్ పెన్మెత్స వెంకటసుబ్బరాజు, సీఎస్ఐఆర్ విశిష్ట శాస్త్రవేత్త, మాజీ డైరెక్టర్, సెంటర్ ఫర్ సెల్యులార్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) ప్రొఫెసర్ సీహెచ్ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పత్రికలు రాజకీయాల మధ్య బంధాలు మారాయి..



నివాళులర్పిస్తున్న బుద్ద మురళి, కళా జనార్దనమూర్తి

చిక్కడపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): గతంలో పత్రికలకు, రాజకీయాలకు మధ్య సంబంధాలు సామాజిక, దేశ ప్రయోజనాల కోసం ఉండేవని, నేడు ఆర్థిక అవసరాల కోసంగా మార్పు చెందాయని రాష్ట్ర సమాచార హక్కుచట్టం మాజీ చీఫ్ కమిషనర్ బుద్ద మురళి అన్నారు. షోయబుల్లాఖాన్ పత్రికా రచయితగా నిజాం అరాచకానికి వ్యతిరేకంగా పోరాడి రజాకార్ల ఆగ్రహానికి గురై హత్యకు గురయ్యారన్నారు. త్యాగరాయగానసభలో దశాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా షోయబుల్లాఖాన్ సంస్మరణ సమావేశం గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ద మురళి మాట్లాడుతూ.. గతంలో గాంధీ, నేతాజీ ప్రకాశంపంతులు వంటి ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు పాత్రికేయరంగంలో ఉన్నారన్నారు. షోయబుల్లాఖాన్ పత్రికను నడిపి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కలిగించారని వివరించారు. జర్నలిస్ట్ జయసూర్య మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో పుట్టిన షోయబుల్లాఖాన్ ఓయూలో ఉన్నత విద్య చదివి నిజాంను ధిక్కరించారని వివరించారు. ప్రజాసేవకుడు వైకుంఠం, గానసభ పాలకవర్గ కమిటీ సభ్యులు బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లు నిబంధనలు పాటించాలి



ఆటోడ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

ఖైరతాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని ఉల్లంఘనులకు జరిమానాలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. శుక్రవారం సైఫాబాద్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎస్ఐలు ప్రసాద్, వినయ్‌కుమార్‌లు పలు ప్రాంతాల్లోని పార్కింగ్ సెంటర్లలో సూచనలు చేశారు. డ్రైవర్లు తప్పకుండా యూనిఫాం ధరించాలని, పోలీసులు సూచించిన పార్కింగ్ ప్రాంతాల్లోనే పార్క్ చేయాలని, ఓవర్ లోడ్, ఎక్కువ మంది ప్రయాణీకులను ఎక్కించుకోవడం, పర్మిట్ లేని చోట్ల ఆటోలను తిప్పడం తదితర నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. ఆటోలపై ఇక మీదట తనిఖీలు ఉంటాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహనచట్టం ప్రకారం జరిమానాలు తప్పవని రాజశేఖర్ హెచ్చరించారు.

'ఉద్యమకారులను స్వరాష్ట్ర సాధకులుగా గుర్తించాలి'



అభివాదం చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రతినిధులు

బర్కత్‌పుర, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారులను స్వరాష్ట్ర సాధకులుగా గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం విజ్ఞప్తి చేసింది. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి 10 వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించాలని ఫోరం విజ్ఞప్తి చేసింది. ఉద్యమకారుల ఆత్మగౌరవం సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈనెల 7 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 17 పార్లమెంట్ నియోజకవర్గాలలో సీఎం రేవంత్‌రెడ్డి కృతజ్ఞత సభలు నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి.సురేందర్‌రెడ్డి, సలహాదారులు డాక్టర్ షోయబ్, ప్రతినిధులు యాలల మహేశ్వర్‌రెడ్డి, కలకోట రాములు, జి.వెంకటేష్‌గౌడ్, నరేందర్ గౌడ్, తాడూరి జగన్‌కుమార్, జంగా సుదర్శన్ తదితరులు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని, ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఉద్యమకారులకు పెన్షన్, ఉచిత బస్, రైలు పాసు, ఆరోగ్యశ్రీకార్డు, 20 లక్షల జీవిత బీమా కల్పించాలని వారు కోరారు. నిరుద్యోగ విద్యార్థులకు 50 లక్షల వడ్డీలేని రుణాన్ని ఇవ్వాలని, విద్యార్థి ఉద్యమకారులకు ఉద్యోగాల భర్తీలో 20 శాతం కోటా కేటాయించాలన్నారు. తెలంగాణ పునర్నిర్మాణం కోసం సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి ఉద్యమకారులందరూ అండగా ఉంటారని వారు తెలిపారు.

బీసీ కులగణన చేపట్టాలి

● 29, 30వ తేదీల్లో చలో ఢిల్లీ

బర్కత్‌పుర, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికలలోపే కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలని, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29, 30 తేదీల్లో చలో ఢిల్లీ, పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్ అధ్యక్షతన 14 బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన హెచ్.వెంకటేశ్వర్లుకి ఆర్.కృష్ణయ్య నియామకపత్రం అందజేశారు. కోట్ల శ్రీనివాస్, వేముల రామకృష్ణ, టి.సుధాకర్ పాల్గొన్నారు.



కంప్యూటర్ ఆపరేటర్లకు సూచనలిస్తున్న డీసీ ప్రశాంతి

నేటి నుంచి ప్రజాపాలన దరఖాస్తుల ఎంట్రీ

ఖైరతాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ సర్కిళ్లలో వచ్చిన ప్రజాపాలన దరఖాస్తులను శనివారం నుంచి ఆన్‌లైన్‌లోకి ఎక్కించనున్నారు. శుక్రవారం ఆపరేటర్లకు ఆయా సర్కిళ్ల ఉప కమిషనర్లు జగన్, ప్రశాంతిలు పలు సూచనలు చేశారు.

వీడియో చూసి లైక్ కొడితే..

డబ్బులిస్తామంటూ మోసం

బంజారాహిల్స్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సెల్‌ఫోన్‌లో వీడియో చూసి లైక్ కొడితే చాలు డబ్బులిస్తామంటూ సైబర్ మోసగాళ్లు ఓ యువకుడిని బురిడీ కొట్టించారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.2 జవహర్‌కాలనీకి చెందిన మహ్మద్ జావెద్ పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్నాడు. కొద్ది రోజుల క్రితం వాట్సాప్ మెసేజ్ వచ్చింది. వీడియో చూసి ఎన్ని లైక్‌లు కొడితే అంత డబ్బు ఇస్తామన్నారు. దీనికి జావెద్ ఒప్పుకున్నాడు. మొదట అతడు చేసిన లైక్‌లకు రూ.800 పంపించాడు. అనంతరం ఐదు వేల కట్టి టాస్క్ పూర్తి చేస్తే రూ.2వేలు బోనస్ ఇస్తామని సైబర్ నేరగాళ్లు చెప్పారు. ఇది నమ్మి జావెద్ డబ్బు చెల్లించారు. అనంతరం మరో రూ.12వేలు చెల్లించారు. టాస్క్ పూర్తి చేసి డబ్బు ఇవ్వమని అడగగా సైబర్ నేరగాళ్లు అతడిని వాట్సాప్ గ్రూప్ నుంచి తొలగించి వెబ్‌సైట్ బ్లాక్ చేశారు. మోసపోయినట్టు గ్రహించిన బాధితుడు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

హుక్కా కేంద్రంపై దాడి.. ఇద్దరి అరెస్ట్

బంజారాహిల్స్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): హుక్కా కేంద్రంపై పోలీసులు దాడి చేసి ఇద్దరిని అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.2 ఇమ్రాన్ ప్లాజాలో గోవింద్ అగర్వాల్ హుక్కా కేంద్రం నిర్వహిస్తున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. బంజారాహిల్స్ ఎస్ఐ వెంకటేష్ తన సిబ్బందితో దాడులు నిర్వహించగా, అక్కడ శ్యాందాస్, అన్వర్‌లు యువతకు హుక్కా సరఫరా చేస్తూ దొరికారు. పోలీసులు వారిద్దరిని అరెస్ట్ చేసి హుక్కా సామగ్రిని సీజ్ చేశారు. నిర్వాహకుడు గోవింద్ అగర్వాల్ పరారీలో ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆస్పత్రికి వెళ్లొచ్చేలోపు చోరీ

యూసుఫ్‌గూడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఆస్పత్రికి వెళ్లొచ్చేలోపు ఓ ఇంట్లో చోరీ జరిగింది. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రెహ్మత్‌నగర్ బ్రహ్మశంకర్‌నగర్‌లో షేక్ సమీద్ కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. భార్య ఫరీదాబేగం, పెద్ద కుమారుడితో కలిసి శుక్రవారం ఉదయం 10 గంటలకు ఉస్మానియా ఆస్పత్రికి వెళ్లి తిరిగి మధ్యాహ్నం రెండు గంటలకు ఇంటికి వచ్చారు. ఇంటి ముందున్న గదికి తలుపులు విరగ్గొట్టి ఉన్నాయి. ఇల్లు చిందరవందరగా ఉంది. పరిశీలించగా రెండు తులాల బంగారు హారం, మూడు తులాల రెండు నెక్లెస్‌లు, ఒకటిన్నర తులం మంగళసూత్రం, చెవిదిద్దులు, జుంకాలు, 10 తులాల షార్ట్ నెక్లెస్, గోల్డ్ చైన్, ఒక లక్షా ఏడు వేల నగదు కనిపించలేదు. దీంతో మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తల్లి, ఇద్దరు పిల్లలు అదృశ్యం

బంజారాహిల్స్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): తల్లి, ఇద్దరు పిల్లలు అదృశ్యమయ్యారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.10కి చెందిన అమీర్ బిన్ అవాద్ మెకానిక్. ఈయనకు భార్య అఫ్రిన్ బేగం, కుమార్తె జువెరా ఫాతిమా, కుమారుడు ఫర్హాన్ బిన్ ఉన్నారు. ఈ నెల 3న అవాద్ పని నిమిత్తం బయటకు వెళ్లి ఇంటికి వచ్చే సరికి భార్య, పిల్లలు కనిపించలేదు. ఇంట్లో కొన్ని వస్తువులు కూడా కనిపించకుండా పోయాయి. వారి ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్థలం కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు

యూసుఫ్‌గూడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): స్థలం కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, చంపుతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఓ వృద్ధుడు మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డిగూడ సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన ఆర్.మురళీధర్ కుమారుడు విష్ణువర్ధన్ పేరు మీద 183 గజాల స్థలం ఉంది. ఈ స్థలంపై కాలనీ అసోసియేషన్ వారితో కోర్టులో కేసు నడుస్తుంది. కాగా, కోర్టు వారు స్టేటస్ కో ఉత్తర్వులు ఇచ్చారు. అయితే, స్థానికంగా ఉండే గొంటి కుమార్‌చౌదరి ఈ స్థలం కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఈ నేపథ్యంలో మధురానగర్ పోలీసులకు మురళీధర్ పలుసార్లు ఫిర్యాదు చేశాడు. గురువారం కుమార్ చౌదరి మళ్లీ స్థలం ప్రహరీ కూలగొట్టి కబ్జా చేసేందుకు ప్రయత్నించాడని, చంపుతానని బెదిరిస్తున్నాడని పోలీసులకు మురళీధర్ ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మారు తాళాలు చేస్తామంటూ చోరీ

● అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

యూసుఫ్‌గూడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): మారు తాళాలు చేస్తామంటూ వచ్చి దృష్టి మరల్చి దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను టాస్క్‌ఫోర్స్, మధురానగర్, కార్మాన పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ ధార్ జిల్లా ఇండోర్ ప్రాంతానికి చెందిన మోను సింగ్(28), నానక్‌సింగ్(41), సత్నాల్‌సింగ్(30), బల్వంత్ సింగ్(30), రాజ్ సింగ్(23), షేర్ సింగ్(19)లు సిక్లిగర్ కమ్యూనిటీకి చెందిన వారు. వీరు తాళాలు చేయడంలో నేర్పరులు. వీరంతా ముఠాగా ఏర్పడి నగరంలోని మధురానగర్, మలక్‌పేట్, చిక్కడపల్లి, కార్మాన పోలీస్‌స్టేషన్ పరిధిలో పలుచోట్ల తాళాలు తయారు చేస్తామంటూ తిరుగుతూ అల్మరా తాళాలు పోగొట్టుకున్న వారిని గుర్తించారు. వారికి తాళాలు చేస్తున్నట్లు నటిస్తూ తాగునీరు కావాలని, టీ కావాలని దృష్టి మళ్లించి అల్మరాలోని విలువైన వస్తువులు దోచుకుని వెళ్లారు. వీరిపై పలు పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి. అంతేకాకుండా మహారాష్ట్రలో కూడా పలు చోట్ల ఇదే తరహాలో దొంగతనాలకు పాల్పడ్డారు. వీరిని పట్టుకునేందుకు మధురానగర్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాస్, కార్మాన ఇన్‌స్పెక్టర్ ఆర్.విద్యాసాగర్‌రెడ్డి, నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఎస్సైలు బి.అశోక్‌రెడ్డి, పి.జనదీప్, జి.నవీన్‌లతో సంయుక్త ఆపరేషన్ చేసి నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి 70 తులాల బంగారు నగలు స్వాధీనం చేసుకున్నారు.

In the court of the Honble II nd senior civil Judge, C.C.C
At: Hyderabad
I.A.No 714 of 2023
IN
O.S.No 389 of 2023

Between:-
Ayainampudi Srinivasa Rao ....Petitioner
AND
Rachapudi Venkata Rao& Other's ....Respondent's

To
1.Rachapudi Venkata Rao
S/o R.Peraiah aged about 41 years, Occ: Self Employee
R/o H.No7-2-1779, Bungalow No 26, Flat.No 502
Sai's Spectra Czech Colony, Road.no 3,
Sanath Nagar, Hyderabad

2. Rachapudi NagaRaja
S/o Rachapudi Venkata Rao
aged about 32 Years, Occ : Pvt. Employee
R/o H.No7-2-1779, Bungalow No 26, Flat.No 502
Sai's Spectra Czech Colony, Road.no 3,
Sanath Nagar, Hyderabad ..... Respondent's

Whereas the Petitioner/plaintiff has instituted above suit along with I.A against you for specific performance. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions relating to suit or who shall be accompanied by some person able to answer all such questions on the 22nd day of Jan 2024 at 10.30 A.M in forenoon to answer the claim. Take the notice in default of your appearance on the day before mentioned the suit will be heard and determined in your absence as exparte.

(by the order of the Hon'ble Court)

Ghatla Yuganndhar,
ADVOCATE.
R/o H.no: 8-3-825/6/1/A/1, YELLAREDDY GUDA.
SRINAGAR COLONY AMEERPET
HYD- 73. CELL: 9848083643

In the court of the Honble II nd senior civil Judge, C.C.C
At: Hyderabad
O.S.No 389 of 2023

Between:-
Ayainampudi Srinivasa Rao ....Plaintiff
AND
Rachapudi Venkata Rao& Other's ....Defendants

To
1.Rachapudi Venkata Rao S/o R.Peraiah
aged about 41 years, Occ : Self Employee
R/o H.No7-2-1779, Bungalow No 26, Flat.No 502
Sai's Spectra Czech Colony, Road.no 3,
Sanath Nagar, Hyderabad

2. Rachapudi Naga Raja S/o Rachapudi Venkata Rao aged about 32 ears, Occ : Pvt. Employee
R/o H.No7-2-1779, Bungalow No 26, Flat.No 502
Sai's Spectra Czech Colony, Road.no 3,
Sanath Nagar, Hyderabad
.....Defendant's

Whereas the Petitioner/plaintiff has instituted above suit against you for specific performance. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions relating to suit or who shall be accompanied by some person able to answer all such questions on the 22nd day of Jan 2024 at 10.30 A.M in forenoon to answer the claim. Take the notice in default of your appearance on the day before mentioned the suit will be heard and determined in your absence as exparte.

(by the order of the Hon'ble Court)

Ghatla Yuganndhar,
ADVOCATE.
R/o H.no: 8-3-825/6/1/A/1, YELLAREDDY GUDA.
SRINAGAR COLONY AMEERPET
HYD- 073. CELL: 9848083643



సీతాఫల్‌మండి కార్యాలయంలో ఫార్మా డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్, ఎండీ సుంకు రామచందర్ తదితరులు

ఫార్మా డైరీ ఆవిష్కరణ

బౌద్ధనగర్, జనవరి5(ఆంధ్రజ్యోతి): జంటనగరాలకు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ విబ్సన్ ఫార్మా వార్షిక డైరీ ఆవిష్కరణ శుక్రవారం సీతాఫల్‌మండి ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగింది. సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్, సంస్థ ఎండీ సుంకు రామచందర్‌తో కలిసి వార్షిక డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తీగుళ్ల కిరణ్‌కుమార్‌గౌడ్, ఆలకుంట హరి, బొల్ల సుమిత్‌యాదవ్, టీఆర్‌టీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అడ్డగుట్ట శ్రీనివాస్, పార్శిగుట్టకు చెందిన విజయ్‌కుమార్‌లకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన లక్ష యాభై రూపాయల విలువ కల లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ ఓసీ) పత్రాలను ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ అందజేశారు.

పారా అథ్లెట్లకు మంచు లక్ష్మి సత్కారం



పారా అథ్లెట్లను సత్కరిస్తున్న మంచులక్ష్మి

సికింద్రాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ క్రీడల్లో సత్తా చాటిన పారా అథ్లెట్లను సినీ నటి, నిర్మాత మంచు లక్ష్మి ఘనంగా సత్కరించారు. ఇటీవల జరిగిన వరల్డ్ ఎబిలిటీ గేమ్స్ తదితర క్రీడల్లో గెలుపొందిన పారా అథ్లెట్లను ఆమె సన్మానించారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్, జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో రసూల్‌పురాలోని ఆదిత్య మెహతా ఫౌండేషన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మంచులక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జావెలెన్‌లో క్యాంస్యంతోపాటు డిస్కర్ త్రో, షాట్‌పుట్‌లో రజత పతకం గెలుచుకున్న జ్యోతి, హ్యాండ్ సైక్లింగ్‌లో కాంస్యం సాధించిన ప్రశాంత్, డిస్కస్‌త్రోలో స్వర్ణం సాధించిన వేణు, జావెలిన్‌లో బంగారు పతకం, షాట్‌పుట్‌లో రజత పతకం సాధించిన శివ, జావెలిన్‌లో కాంస్యం సాధించిన జాను, షాట్‌పుట్‌లో, జావెలిన్‌లో బంగారు పతకాలు సాధించిన శివాని, పారా షూటింగ్‌లో రజత పతకం సాధించిన ఖుష్బూలను సత్కరించి, వారిని అభినందించారు. కాగా 15ఏళ్ల వయస్సులో రజత పతకం సాధించిన ఖుష్బూను ప్రత్యేకంగా అభినందించారు. కాగా ఏఎంఎఫ్ ట్రస్టీ శిల్పారెడ్డి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ముఖ్యకార్యనిర్వహణాధికారి డి.మధుకర్‌నాయక్, ఎన్ఎండీసీ చైర్మన్ అమితవ్ ముఖర్జీ, జేఎన్‌వి సౌత్ రీజియన్ హెడ్ టి.గోపాలకృష్ణ, ఏఎంఎఫ్ ఫౌండర్ ఆదిత్య మెహతా తదితరులు పాల్గొన్నారు.

'గుంటూరు కారం' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అనుమతి నిరాకరణ

బంజారాహిల్స్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మహేష్ బాబు నటించిన గుంటూరు కారం సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఈనెల 6న యూసుఫ్‌గూడ ఫస్ట్ బెటాలియన్‌లో ఈవెంట్ నిర్వహించేందుకు అనుమతించాలని నిర్వాహకులు పోలీసులకు దరఖాస్తు చేసుకున్నారు. ఇటీవలే బిగ్‌బాస్ ఫైనల్స్ సందర్భంగా అన్నపూర్ణ స్టూడియో వద్ద జరిగిన అలజడి, గతంలో తలెత్తిన ట్రాఫిక్ సమస్యలను దృష్టిలోపెట్టుకొని జూబ్లీహిల్స్ పోలీసులు అనుమతి నిరాకరించారు.

ఆంగ్లో ఇండియన్ క్రిస్మస్ వేడుకల పేరుతో ..

నిధుల దుర్వినియోగం

రెజిమెంటల్‌బజార్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : ఆంగ్లో ఇండియన్ సామాజిక వర్గానికి సంబంధం లేని వ్యక్తి ఆంగ్లో ఇండియన్ క్రిస్మస్ వేడుకల పేరుతో రూ.30లక్షల నిధులు దుర్వినియోగం చేశారని ఆల్ ఇండియా దళిత క్రైస్తవ సమాఖ్య కార్యదర్శి జెరూసలేం మత్తయ్య, క్యాథలిక్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రతినిధి ఆండ్రూ జేవియర్‌లు శుక్రవారం ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్, ప్రిన్సిపాల్ సెక్రటరీ మైనార్టీ వెల్ఫేర్, సీఎంఓ,సెక్రటరీ తెలంగాణ ఫిర్యాదు చేశారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఆంగ్లో ఇండియన్ క్రిస్మస్ వేడుకలకు రూ.30లక్షలు కేటాయిస్తుందని, ఈ సంవత్సరం కేటాయించిన డబ్బులను ఓ వ్యక్తి కొంత మంది సమక్షంలో వేడుకలు నిర్వహించి మిగతా డబ్బులను సొంతానికి వాడుకునే అవకాశం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు వ్యక్తి శనివారం క్రిస్మస్ ట్రీట్, బాల్‌రూమ్ డాన్సింగ్ సెలబ్రేషన్స్ నిర్వహిస్తున్నట్లు వాట్సప్ గ్రూప్‌లలో పెట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. క్రిస్మస్ అయిపోయిన తరువాత వేడుకలు నిర్వహించడం ప్రజా ధనం వృధా అవుతుందని, చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



మాట్లాడుతున్న బుద్ధ మురళి

ఆర్థిక ప్రయోజనాలతో పత్రికలు, రాజకీయాల మధ్య బంధం

చిక్కడపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): గతంలో పత్రికలకు, రాజకీయాలకు మధ్య సంబంధాలు సామాజిక, దేశ ప్రయోజనాల కోసం ఉండేవని, నేడు ఆర్థిక అవసరాల కోసంగా మార్పు చెందాయని రాష్ట్ర సమాచార హక్కుచట్టం మాజీ చీఫ్ కమిషనర్ బుద్ధ మురళి అన్నారు. షోయబుల్లాఖాన్ పత్రికా రచయితగా నిజాం అరాచకానికి వ్యతిరేకంగా పోరాడి రజాకార్ల ఆగ్రహానికి గురై హత్యకు గురయ్యారన్నారు. త్యాగరాయగానసభలో దశాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా షోయబుల్లాఖాన్ సంస్మరణ సమావేశం గానసభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధ మురళి మాట్లాడుతూ.. గతంలో గాంధీ, నేతాజీ ప్రకాశంపంతులు వంటి ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు పాత్రికేయరంగంలో ఉన్నారన్నారు. షోయబుల్లాఖాన్ పత్రికను నడిపి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కలిగించారని వివరించారు. జర్నలిస్ట్ జయసూర్య మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో పుట్టిన షోయబుల్లాఖాన్ ఓయూలో ఉన్నత విద్య చదివి నిజాంను ధిక్కరించారని వివరించారు. ప్రజాసేవకుడు వైకుంఠం, గానసభ పాలకవర్గ కమిటీ సభ్యులు బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సివరేజీ పైపులైన్ పనులకు శంకుస్థాపన



మహ్మద్‌గూడలో సివరేజీ పైపులైన్ నిర్మాణపనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సామల హేమ

బౌద్ధనగర్, జనవరి5(ఆంధ్రజ్యోతి): మహ్మద్‌గూడలో సివరేజీ పైపులైన్ పనులకు శుక్రవారం సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. సుమారు ఐదులక్షల రూపాయల వ్యయంతో ఈ పనులను చేపడుతున్నారు. పనుల్లో నాణ్యత పాటించాలని, సివరేజీ పైపులైన్ పనులను తొందరగా పూర్తిచేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం కృష్ణ, మేనేజర్ నవ్య పాల్గొన్నారు.

నాడు ఘనం.. నేడు అధ్వానం

తిరుమలగిరి ఫుట్‌బాల్ గ్రౌండ్ దుస్థితి



తిరుమలగిరిలోని ఫుట్‌బాల్ గ్రౌండ్

- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో క్రీడాకారులు



వర్షాకాలంలో వరదనీటితో నిండిన ఫుట్‌బాల్ గ్రౌండ్ (ఫైల్)

తిరుమలగిరి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతా రహిత్యంతో తిరుమలగిరిలోని ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో సదుపాయాలు లేక క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు గ్రౌండ్ నిండా నీళ్లు చేరి చెరువును తలపిస్తుంది. ఈ గ్రౌండ్‌లో ప్రాక్టీస్ చేసిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించిన విషయం అందరికీ తెలిసిందే.

ఇండియన్ కెప్టెన్‌గా అముల్‌రాజ్, టోనీ జతురాజ్, ఎం.మోహన్, ఫ్రాంచైస్ జీవీఆర్, ఎన్.మచ్చేందర్‌కుమార్, పి.పి.రాజ్‌కుమార్ తదితరులు జాతీయ స్థాయిలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. అయితే, గ్రౌండ్‌లో మా త్రం వసతులు లేక క్రీడాకారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రౌండ్ వర్షాకాలం నీళ్లు, ఎండా కాలంలో దుమ్ము ధూళితో నిండిపోయింది. దీంతోపాటు క్రీడాకారులకు అనువుగా లేకుండా ఎత్తుపల్లాలు ఉండి, క్రీడాకారులు సరిగా ప్రాక్టీస్ చేయలేకపోతున్నారు. ఈ క్రీడా మైదానంలో ప్రైమరీ స్కూల్ నుంచి డిగ్రీ కళాశాల విద్యార్థుల వరకు ప్రాక్టీస్ చేస్తుంటారు.

క్రీడాకారులకు పుట్టినిల్లు

తిరుమలగిరి, బొల్లారం ప్రాంతాల్లో బ్రిటీష్ మిలటరీ అధికారులు అధికంగా ఉండేవారు. వారంతా సాయంత్రంపూట ఆటవిడుపులో భాగంగా ఇదే గ్రౌండ్‌లో ఫుట్‌బాల్ ఆడేవారు. తిరుమలగిరి, బొల్లారం ప్రాంతాలకు చెందినవారు బ్రిటీష్ మిలటరీ అధికారుల ఫుట్‌బాల్ ఆట తీరును చూస్తూ ఆ ఆటపై ముచ్చటపడిపోయేవారు. అలా ఆ ప్రాంతవాసులకు కూడా ఆ ఆటపై మోజు పెరిగింది. దీం తో ఇక్కడ వాళ్లు కూడా ప్రాక్టీస్ చేయడం ప్రారంభించారు. ఇక్కడ ప్రాక్టీస్ చేసిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రా తినిధ్యం వహించారు.

దీంతో పాటు స్పోర్ట్స్ కోటాలో పబ్లిక్ సెక్టార్లో ఉద్యోగాలు చేసుకుంటూ స్థిరపడ్డారు. మిలటరీ ఆధీనంలో ఉన్న ఈ గ్రౌండ్‌లో సాధారణ పౌరులు ఆడుకోవచ్చని దివంగత ప్రధాని ఇందిరాగాంధీ అప్పట్లో ఆదేశించారు.

వర్షం నీళ్లు రాకుండా చూడాలి

వర్షాకాలంలో గ్రౌండ్ పూర్తిగా వర్షం నీళ్లతో నిండి బురదమయంగా మారుతుంది. దీంతో గడ్డి ఏపుగా పెరుగుతుంది. మేత కోసం గేదెలు గ్రౌండ్‌లో తిష్ఠవేసి గ్రౌండ్‌ను పూర్తిగా కలియతిరగడంతో గ్రౌండ్ గుంతలమయంగా మారుతుంది. క్రీడాకారులు ప్రాక్టీస్ చేయలేకపోతున్నారు. మిలటరీ క్వార్టర్స్ వద్ద గోడ అడ్డంగా కట్టడంతో వర్షం నీళ్లతో గ్రౌండ్ నిండుతుంది. గ్రౌండ్ పచ్చిగా కావడంతో సగం గ్రౌండ్‌లో ఆడుకోవాల్సి వస్తుంది. రక్షణ శాఖ అధికారులు స్పందించి ఒక వంద మీటర్ల వరకు పైప్‌లైన్ వేస్తే సాఫీగా వెళ్లిపోతాయి. 1963లో జాతీయ క్రీడాకారుడు దివంగత టోనీశాస్త్రీ సాకర్ క్లబ్‌ను ఏర్పాటు చేసి ఎన్నో టోర్నమెంట్‌లు నిర్వహించారు. అందరికీ శిక్షణ ఇచ్చి మంచి క్రీడాకారులను దేశానికి, రాష్ట్రానికి అందించారు. ప్రస్తుతం ఆ క్లబ్ అలానే కొనసాగిస్తూ శిక్షణ ఇస్తున్నాం.

\- మోహన్ జాతీయ క్రీడాకారుడు

గ్రౌండ్‌ను చదును చేయాలి

గ్రౌండ్ చదునుగా లేకపోవడంతో క్రీడాకారులు ప్రాక్టీస్ చేస్తే కిందపడిపోయి కాళ్ళు విరిగిపోయే ప్రమాదం ఉంది. మంచినీటి వసతి లేదు. వాష్ రూమ్‌లు అందుబాటులో లేకపోవడంతో క్రీడాకారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

-సూర్య కిరణ్

సదుపాయాల కల్పనకు కృషి



తిరుమలగిరి ఫుట్‌బాల్ గ్రౌండ్ రక్షణ శాఖ ఆధీనంలో ఉంది. ఆ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాను. గ్రౌండ్ అభివృద్ధి, వాష్‌రూంలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తాను. మంచినీటి వసతి కూడా ఏర్పాటు చేస్తాం. క్రీడాకారులకు పోటీలను తిలకించడానికి వెళ్ళే ప్రేక్షకులకు కూడా సకల సౌకర్యాలు కల్పిస్తాం. అన్ని హంగులతో తీర్చిదిద్దడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళతాము.

కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ

ఉదయం ఆక్రమణల తొలగింపు..

సాయంత్రం యథావిధిగా



సాయంత్రానికి ఆక్రమణలకు గురైన రోడ్డు



ఉదయం ఇలా..

రాంగోపాల్‌పేట్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : రోడ్లను ఆక్రమించేవారు మారరు అనడానికి పాన్‌బజార్ పరిస్థితే ఉదాహరణ. "పార్కింగ్‌కు స్థలమేది?" అని శుక్రవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన మహంకాళి ట్రాఫిక్ పోలీసులు ఉదయం పదకొండు గంటల సమయంలో పాన్ బజార్, సుభాష్ రోడ్డులలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రోడ్లు, వీధుల్లో అక్రమంగా పార్క్ చేసిన వాహనాలను తొలగించారు. కానీ మేము మారము... మేము ఇంతే అన్న చందాన రోడ్ల ఆక్రమణదారులు తిరిగి సాయంత్రానికి రోడ్లపై యథావిధిగా ఆక్రమ పార్కింగ్ చేశారు. దీనితో సమస్య మొదటికొచ్చినట్లయ్యింది. ఇలా రోడ్లను ఆక్రమించి పార్క్ చేస్తే రాకపోకలు సాగించే వారికి దారెలా అని, ఈ సమస్యకు పరిష్కారం ఎలా అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఈ అక్రమ పార్కింగ్ విషయమై శాశ్వత పరిష్కారం కనుగొనాలని కోరుతున్నారు. రోడ్లను ఆక్రమించి, పార్క్ చేసేవారు మారరని, వీరి వల్ల ఇతరులు ఇబ్బంది పడవలసి వస్తుందని ప్రజలు వాపోతున్నారు.

అన్ని ప్రభుత్వ బడుల్లో

యాజమాన్య కమిటీలు వేయాలి

- కొత్త సాయిలక్ష్మి



ప్రజావాణిలో మెమోరాండం సమర్పిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

అడ్డగుట్ట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ బడుల్లో "పాఠశాల యజమాన్య కమిటీ" కమిటీలను ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ తల్లుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్త సాయిలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజావాణి కార్యక్రమంలో మెమోరాండం సమర్పించారు. అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ బడుల్లో అల్పాహారం, యాజమాన్యాల కమిటీలు వెంటనే ఏర్పాటు చేయాలని మెమోరాండంలో కోరామని చెప్పారు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రతి రెండు సంవత్సరాల కొకసారి ఎన్నికలు నిర్వహించి ఈ కమిటీలను ఎన్నుకోవాలన్నారు. ఈ కమిటీల విద్యా హక్కు చట్టం ప్రకారం బాలల, టీచర్ల పనితీరును పర్యవేక్షించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను పటిష్ఠం చేయడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో నాలుగేళ్ల నుంచి పాఠశాల యజమాన్య కమిటీలకు ఎన్నికలు జరుగలేదన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ బడుల్లో పోషకాహార లేమి తగ్గించడానికి విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నారని, మండలానికి రెండు పాఠశాలల్లో మాత్రే విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నారన్నారు. ప్రజావాణిలో తల్లుల సంఘం ప్రతినిధులు వసంత, లలిత, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మీనారాయణ, ప్రవీణ్, సందీప్‌లు పాల్గొన్నారు.

'ఆరు గ్యారెంటీలతో ప్రజల్లో ఆనందం'



దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని సందర్శించిన తెలంగాణ ఉద్యమకారుల ఆందోళనకారుల సమితి చైర్మన్ ఎస్.యాదగిరి

అడ్డగుట్ట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకం ప్రజల్లో ఆనందం నింపిందని తెలంగాణ ఉద్యమకారుల ఆందోళనకారుల సమితి చైర్మన్ ఎస్.యాదగిరి అన్నారు. శుక్రవారం అడ్డగుట్ట తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న బాబు జగ్జీవన్‌రాం కమ్యూనిటీ హాలులో ఉన్న దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్డగుట్టలో 70 శాతం నిరుపేదలు, మధ్యతరగతి వాళ్లే ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకంను ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేందుకు కేంద్రాల వద్ద క్యూ కడుతున్నారన్నారు. తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో అభివృద్ధి చేస్తే, ఇప్పుడు ప్రజలు ఎందుకు ఇబ్బందులు పడతారని, ఇలా కేంద్రాల వద్ద ఎందుకు క్యూ కడతారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ఉద్యమకారులకు పూర్తి న్యాయం జరుగుతుందని నమ్ముతున్నామన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సత్తమ్మ, కమల, ఎల్లమ్మ, స్వరాజ్యలక్ష్మి, వెంకటలక్ష్మి, రామలీల, ఖాజా, సుచరిత రూప, ఇస్సాక్‌లు పాల్గొన్నారు.



డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డితో వైద్యులు

పర్సనలైజ్డ్ ఔషధాలను అందించడం కీలకం

- ఏఐజీ ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఆస్పత్రి పర్సనలైజ్డ్ మెడిసిన్ ప్రామాణిక అభ్యాసంగా మారాలని, అందరికీ కచ్చితమైన, సమర్థవంతమైన, సరసమైన పర్సనలైజ్డ్ ఔషధాలను అందించడం అనేది కీలకమని ఏఐజీ ఆస్పత్రి చైర్మన్, గ్యాస్ట్రోఎంటరాలజీ చీఫ్ డాక్టర్ డి.నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లో ఉప్పలూరి-హెచ్ పర్సనలైజ్డ్ మెడిసిన్ క్లినిక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన 'జెనీకనెక్ట్ ఆర్ఎక్స్'ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్సనలైజ్డ్ మెడిసిన్‌పై పరిశోధనలు జరగాలన్నారు. డాక్టర్ వినయేందర్ తుల్లా మాట్లాడుతూ జెనీకనెక్ట్ ఆర్ఎ 'జెనీకనెక్ట్ ఆర్ ఎక్స్' జన్యు సమాచారాన్ని డీకోడ్ చేయడం ద్వారా డ్రగ్ డిస్కవరీలో విప్లవాత్మక మార్పులు చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైద్యులు కళ్యాణ్ ఉప్పలూరి, హిమ చల్లా, ఏఐజీ ఆస్పత్రుల వైస్ చైర్మన్ పెన్మెత్స వెంకట సుబ్బరాజు, సీఎస్ఐఆర్ విశిష్ట శాస్త్రవేత్త, మాజీ డైరెక్టర్, సెంటర్ ఫర్ సెల్యులార్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) ప్రొఫెసర్ సీహెచ్ మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో తప్పిపోయిన మూడేళ్ల చిన్నారి

తల్లిదండ్రులకు అప్పగించిన రైల్వే పోలీసులు



చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న జీఆర్‌పీ ఎస్సై మాజీద్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రైల్వే స్టేషన్‌లో తప్పిపోయిన మూడేళ్ల చిన్నారిని జీఆర్‌పీ పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. సికింద్రాబాద్ రైల్వే ఎస్సై మాజీద్ తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్‌కు చెందిన మహేష్ భార్య, మూడేళ్ల చిన్నారి కలిసి తమ బంధువులు శబరికి వెళుతున్న క్రమంలో సాగనంపేందుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు ప్లాట్‌ఫాం నెంబరు 7లోకి చేరుకున్నారు. ఈలోగా ఆడుకుంటున్న మూడేళ్ల చిన్నారి కనిపించకపోవడంతో తల్లిదండ్రులు వెంటనే జీఆర్‌పీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే అప్రమత్తమైన స్మైలీ ఆపరేషన్ కింద జీఆర్‌పీ సీఐ శ్రీనుతోపాటు ఎస్సైలు, కానిస్టేబుళ్లు రెండు బృందాలుగా గాలించడం మొదలు పెట్టారు. ప్లాట్‌ఫాం కొద్ది దూరంలో ఉన్న చిన్నారి కనిపించడంతో చిన్నారిని చేరదీశారు. అనంతరం చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగించారు. మూడేళ్ల చిన్నారి ఆచూకీ తెలియడంతో తల్లిదండ్రుల ఆనందం వ్యక్తం చేశారు.


8 వేలకు చేరిన ప్రజాపాలన దరఖాస్తులు



ప్రజాపాలన దరఖాస్తులు అందజేస్తున్న మహిళలు పరిశీలిస్తున్న బోర్డు అధికారి దేవేందర్



ప్రజా పాలన దరఖాస్తులను పరిశీలిస్తున్న వెన్నెల



బౌద్ధనగర్‌లో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు, మాజీ కార్పొరేటర్ కందినారాయణ

బోయిన్‌పల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం నేటితో ముగియనుంది. ఈ క్రమంలో కంటోన్మెంట్ 1, 6 వార్డులలో బోర్డు అధికారులు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటుచేశారు. దీంతో ప్రజలు ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద వారి వారి దరఖాస్తు ఫారాలు అందించారు. శుక్రవారం సాయంత్రం వరకు 1, 6 వార్డుల్లో ప్రజాపాలనకు సంబంధించిన 8,741 ప్రజాపాలన దరఖాస్తులు, 17 వందల కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు అందినట్లు అధికారులు వెల్లడించారు. శనివారం దరఖాస్తుల గడువు ముగియనుండడంతో దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు స్పష్టం చేశారు. దరఖాస్తుల నిబంధనలపైన ప్రజలు అయోమయం గందరగోళం కొనసాగింది.

దీంతో వేర్వేరు పథకాల కోసం ఒక్కో కుటుంబం నుంచి ఇద్దరు ముగ్గురు దరఖాస్తు చేస్తున్నారు. పింఛన్లు, రైతుభరోసా పథకాలలో లబ్ధిపొందుతున్న వారు మళ్లీ దరఖాస్తుచేయాల్సిన అవసరంలేదని, కొత్తగా అవసరమైన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టత ఇచ్చినప్పటికీ ప్రజలు పట్టించుకోకుండా దరఖాస్తులు అందజేశారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన తర్వాత వచ్చిన సమాచారం ఆధారంగా ఎంతమందికి అవసరమనే అంచనా వచ్చాక పథకాల అమలు కోసం పూర్తిస్థాయి విధి విధానాలు, నిధుల కేటాయింపుపై కసరత్తు జరిగే అవకాశం ఉందని సంబంధిత అధికారులు వెల్లడించారు. నేడు చివరి రోజు శనివారం కావడంతో ప్రైవేట్ ఉద్యోగులతోపాటు వివిధ సంస్థలలో పనిచేసేవారికి సెలవు ఉండడంతో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు రావచ్చని అంచనాతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

సికింద్రాబాద్ : ఎన్నికల హామీలను నెరవేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కసరత్తులో భాగంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో అధికారులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వెన్నెల విజ్ఞప్తి చేశారు. తాజ్‌బంద్‌లోని ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఆమె శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది, ప్రజలతో కొద్దిసేపు ముచ్చటించారు. ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ కొత్త సంజీవరెడ్డి, గజ్వేల భరత్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

బౌద్ధనగర్ : ప్రజాపాలన దరఖాస్తుల సమర్పణకు మరొక్క రోజు ఉండటంతో శుక్రవారం బౌద్ధనగర్ జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయంలో మహిళలు, ప్రజలు అధికసంఖ్యలో దరఖాస్తులను సమర్పించారు. అభయ హస్తం, ఆరుగ్యారెంటీల దరఖాస్తులను స్వీకరించటానికి అధికారులు ఆరుకౌంటర్లును ఏర్పాటు చేశారు.